క్లుప్తంగా

నేడు భట్టిప్రోలులో పింఛన్ల పంపిణీ

భట్టిప్రోలు: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం 4 గంటలకు కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో కొత్తగా 330 పింఛన్లు మంజూరయ్యాయని, 8046 మందికి పింఛన్లు వస్తున్నాయని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీకి మంత్రి మేరుగ నాగార్జున హాజరుకానున్నట్లు ఎంపీపీ తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

వక్తృత్వం పోటీలకు విద్యార్థుల నుంచి స్పందన

రేపల్లె: పట్టణంలోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జీవిత చరిత్రపై శుక్రవారం అహ్మదీయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ వక్తృత్వం పోటీలు నిర్వహించింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాజిద్ బాషా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సమాఖ్య అధ్యక్షుడు దారం సాంబశివరావు, నిర్వాహకులు తాహెర్ అహ్మద్, శ్రీనివాసరావు, రవిబాబు, రిజ్వానా సుల్తానా పాల్గొన్నారు.

రెండు వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చెరుకుపల్లి: మండలంలోని బలుసులపాలెం (ఓసీ), చెరుకుపల్లి-2 (బీసీ) గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న రెండు వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 11 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 10వ తరగతి లేదా తత్సమానమైన పరిక్షలో ఉత్తీర్ణతతో పాటు ఆధార్ కార్డులో, పదో తరగతి సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ ఒకటై ఉండాలని తెలిపారు. 31.12.2022 నాటికి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల్లోపు వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

నేటి నుంచి శ్రీరామ నామ కోటి మహోత్సవాలు

భట్టిప్రోలు: అద్దేపల్లి రామ నామ క్షేత్రంలో శనివారం నుంచి 10వ తేదీ వరకు 72వ శ్రీరామ నామ కోటి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు కొన్నిపాటి భాస్కరరావు, సహాయ కార్యదర్శి కాగిత ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సామూహిక పూజలు, శ్రీ సీతారామ కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం, నాలుగు రోజుల పాటు భగవద్గీత పారాయణం, భక్తి జ్ఞానాల్ని పెంపొందించే హరి కథలు, ఉపన్యాసాలు, సంకీర్తనలు జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉత్సవాలను అధ్యక్షుడు భాస్కరరావు ప్రారంభించి పతాకావిష్కరణ చేశారు.

ఉపాధ్యాయురాలి మృతి


నాగలక్ష్మి (ఫైల్)

చెరుకుపల్లి: మండలంలోని గుళ్లపల్లి జెడ్పీ హైస్కూలులో సోషల్ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఎస్.వి. నాగలక్ష్మి (60) గురువారం మృతి చెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందారు. స్వగ్రామం ఐలవరంలో ఆమె భౌతికకాయాన్ని హెచ్‌ఎం పులి లాజర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించి నివాళులర్పించారు.

నేడు గుళ్లపల్లిలో హెచ్‌ఎంల సమావేశం

చెరుకుపల్లి: బాపట్ల డివిజన్ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండలంలోని గుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం పులి లాజర్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి రామారావు హాజరవుతారని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులంతా విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

గృహ నిర్మాణాలకు సిద్ధం కావాలి

ఏట్రవారిపాలెం(కర్లపాలెం): గృహ నిర్మాణాలకు అంతా సిద్ధం కావాలని హౌసింగ్ ఏఈ ఎస్‌కే అన్వర్ బాష తెలిపారు. ఏట్రవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గృహ నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వర్ బాషా మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో స్థలాలు పొందినవారు, సొంత స్థలం ఉండి ఇల్లు లేనివారికి ప్రభుత్వం చేయూత నిస్తోందని తెలిపారు. జగనన్న కాలనీల్లో స్థలాలు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తోందని, మౌలిక వసతులు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. గృహాలు నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డులు కూడా మంజూరు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులురెడ్డి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పింఛన్ పెంపుతో వృద్ధుల్లో ఆత్మస్థైర్యం

మంత్రి మేరుగ నాగార్జున


అమర్తలూరు ఆర్య వైశ్య కల్యాణ మండపంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

అమర్తలూరు(వేమూరు): పింఛన్ పెంపుతో వృద్ధుల్లో ఆత్మస్థైర్యం కలిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. అమర్తలూరులోని ఆర్య వైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం ఆయన వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ. 2750కి పెంచినట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత గల వారందరికీ పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చనిపోయిన వ్యక్తి పింఛను మరొక వ్యక్తికి మాత్రమే ఇచ్చే వారని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఆరు నెలలకూ మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అమర్తలూరు మండలంలో కొత్తగా 267 పింఛన్లు మంజూరు చేశామని తెలిపారు. నియోజక వర్గ ఇన్‌చార్జి మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికీ భరోసా కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రావర్ల నరేంద్ర, జెడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరు లావణ్య, గ్రామ సర్పంచ్ రాము, యలవర్తి సురేష్, సర్పంచులు కొండమూడి శ్యామల, పెదపూడి ఆనంద్‌బాబు, మూల్పూరు జయశ్రీ , పార్టీ నేత శివాజీ, నియోజక వర్గం ప్రత్యేకాధికారి బొంత అర్జునరావు, వైస్ ఎంపీపీ కూచిపూడి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన ఖర్మ చంద్రబాబు: మేరుగ

పదమటపాలెం(భట్టిప్రోలు): టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఖర్మలా దాపురించారని మంత్రి మేరుగ నాగార్జున ధ్వజమెత్తారు. భట్టిప్రోలు మండలం కోనేటిపురం పంచాయతీ పరిధిలోని పడమటిపాలెంలో శుక్రవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మంత్రి ప్రజల్ని ఆప్యాయంగా పలకరించారు. గడప గడపకు వెళ్లి వివిధ సంక్షేమ పథకాల వల్ల చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అర్హులకు సంక్షేమ పథకాల అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని చెప్పారు. సీఎం జగన్ పాలనలో అవినీతి రహిత సంక్షేమం, అభివృద్ధిని చూసి చంద్రబాబు ఓర్వలేక పనికట్టుకుని ప్రభుత్వంపై విషం చిముతున్నారని మంత్రి విమర్శించారు. పేదలను ఇంకా పేదలుగా ఉంచడానికి ఇంకా కుట్రలు పన్నుతున్న చంద్రబాబును చూసి ప్రజలు ఇదేమి ఖర్మరా బాబూ రాష్ట్రానికి అని నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును శాశ్వతంగా ఇంటికి పంపడం ఖాయమని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, వైస్ ఎంపీపీలు కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, సూరేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు(చినబుజ్జి), గ్రామ ఉప సర్పంచ్ పడమట వెంకటేశ్వరమ్మ, పంచాయతీ వార్డు సభ్యులు తాతా విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు కేసన కృష్ణయ్య, దారా చెన్నయ్య, పెద్దిశెట్టి వెంకటేశ్వరరావు, దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ, వేపూరి శివనాగు, పంతగాని బాలు, మల్లోలు నాగబాబు, తాతా అంకమ్మ, సూరగాని కృష్ణ, నన్నెపాముల శివకుమార్ , వేల్పూరి నాగేశ్వరరావు, తాతా నాగరాజు, పడమటి చలమయ్య, మాణిక్యారావు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం పంపిణీ


నగదును మృతురాలి కుమార్తెకు అందజేస్తున్న సర్పంచ్ రవి కిరణ్మయి

భట్టిప్రోలు: స్థానిక-1 సచివాలయం పరిధిలోని మంద్రు రాజేశ్వరి గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో వైఎస్సార్ బీమా కింద మట్టిఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను శుక్రవారం ఆమె కుమార్తె రత్నకుమారికి సర్పంచ్ ధారా రవి కిరణ్మయి అందించారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి పి. శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యుడు పెరికల శ్యామ్ సుందర్, వెల్ఫేర్ అసిస్టెంట్లు వి. సురేష్ ఎస్. నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు ధారా చెన్నయ్య పాల్గొన్నారు.

నగరంలో...
మండలంలోని బొరమాదిగపల్లికి చెందిన గుంటూరు నాగరాజు కుటుంబ సభ్యులకు శుక్రవారం సర్పంచ్ చందోలు దేవదాసు వైఎస్సార్ బీమా నగదును అందజేశారు. నాగరాజు అనారోగ్య కారణంగా మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ. 10వేలను కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఏడుకొండలు రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయానికి వెండి పూజా సామగ్రి బహూకరణ

రేపల్లె రూరల్: శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక స్వయం భూరామలింగేశ్వరస్వామి పూజలకు అవసరమైన రూ.25వేల విలువైన వెండి సామగ్రిని పట్టణానికి చెందిన అడుసుమల్లి ఝాన్సీలక్ష్మి తల్లిదండ్రులు రామకృష్ణారావు, శాంతకుమారి జ్ఞాపకార్థం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణికి ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

డీఎంహెచ్‌వో విజయమ్మ

భట్టిప్రోలు: వైద్య ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని బాపట్ల డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మ హెచ్చరించారు. ఆమె శుక్రవారం భట్టిప్రోలు హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భట్టిప్రోలు వైద్యశాలలో సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవమేనని, నియమించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. స్టాఫ్ నర్సుల రిక్రూట్‌మెంట్ జరుగుతోందని, దీంతో ఆ సమస్య తీరిపోతుందని చెప్పారు. వైద్యశాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కోవిడ్ తరువాత జరగలేదని ఆమె దృష్టికి తీసుకురాగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి వైద్యశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వైద్యశాలలో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, ఎప్పుడు వస్తున్నారో.. ఎప్పుడు వెళుతున్నారో అర్థం కావడం లేదని జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వైద్యురాలు డి.లక్ష్మీపద్మజ గజిటెడ్ హోదా ఉన్నప్పటికీ సంతకం చేయననడంపై కో-ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్ డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకువచ్చారు. వైద్యురాలు అహంకారపూరితంగా వ్యవహరించడంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె సిబ్బందితో సమావేశమయ్యారు. వైద్యశాలను, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆమె వెంట సీహెచ్‌వో డి. మాతయ్య, సిబ్బంది ఉన్నారు.

బాబాకు ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు: స్థానిక రథం సెంటర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న 78వ జయంత్యుత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున ఓంకారం, నగర సంకీర్తన, సుప్రభాతం, కాకడా హారతి నిర్వహించారు. శ్రీ సాయినాథుడికి తులసీ దళాలతో సహస్ర నామార్చన, పాదుకలకు అభిషేకం చేశారు. కార్యక్రమాల్ని దేవస్థాన కమిటీ అధ్యక్షుడు తమ్మిన రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి బాలకృష్ణమూర్తి, కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్ పర్యవేక్షించారు.

వైభవంగా శివ ముక్కోటి వేడుకలు


కొల్లూరు అనంతభోగేశ్వరాలయంలో అన్నాభిషేకం


బాపట్లలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర మహోత్సవం

కొల్లూరు: శివ ముక్కోటి వేడుకల్ని కొల్లూరు మండలంలోని శైవ క్షేత్రాల్లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయాలకు తరలివెళ్లి ఉత్తర ద్వారం ద్వారా దైవ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కొల్లూరు గంగా పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు

చెరుకుపల్లిలో..
గుళ్లపల్లిలోని శ్రీ గంగాంబికా సమేత ఆనందీశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శివముక్కోటి సందర్భంగా స్వామివారికి అన్నాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ప్రయాగ రాంబాబు స్వామికి ఆరుద్రోత్సవం నిర్వహించారు. వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలతో పాటు 1001 కేజీలతో అన్న అభిషేకాలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యన్నారాయణ, కమిటీ చైర్మన్ ఓగిరాల వీరాస్వామి, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేపల్లె రూరల్‌లో...
నియోజకవర్గంలోని పలు శైవాలయాలలో శుక్రవారం శివ ముక్కోటి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. రేపల్లె పట్టణంలోని రైలుపేటలో స్వయంభూ రామలింగేశ్వరస్వామి, ఇసుకపల్లిలో చెన్నమల్లేశ్వరస్వామి, ఓల్డ్ టౌన్‌లో ఉమామహేశ్వరస్వామి , చోడాయపాలెంలోని చౌడేశ్వరస్వామి , బేతపూడిలో చెన్నమల్లేశ్వరస్వామి, మొర్తోటలోని ముక్తేశ్వరస్వామి , కారుమూరులోని అద్వైత పరబ్రహ్మేశ్వరస్వామి ఆలయాల్లో శివ ముక్కోటి పూజలు నిర్వహించారు.

బాపట్లలో...
స్థానిక శ్రీ సత్యనారాయణ పుర అగ్రహారంలోని శ్రీ గంగా పర్వతవర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు శివ ముక్కోటిని(ఆరుద్ర మహోత్సవం) అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వరస్వామికి అర్చకులు విశేష 'అన్నాలంకృత దివ్య అలంకరణ' చేశారు. పూజల్లో ఆలయ ధర్మకర్త ఆదూరి హరినారాయణ నెమలికంటి హనుమంతరావు, అర్చకులు కొల్లిపరప్రసాద్ స్వామి, గూడూరు చిట్టిబాబు, పంగులూరి కౌండిన్య, భీమవరపుసురేష్ శర్మ, భువనగిరి వెంకట్ పాల్గొన్నారు.

భట్టిప్రోలులో..
భట్టిప్రోలు రథం సెంటర్‌లో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి, శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ వితలేశ్వరస్వామి దేవాలయాలలో శాస్త్రోక్తంగా శివలింగానికి అన్నాభిషేకం నిర్వహించిన అనంతరం ఆరుద్రోత్సవం జరిపారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో కొలువైన శ్రీ రాజరాజ నరేంద్రస్వామి ఉత్తర ద్వార దర్శనంలో భక్తులకు దర్శనమిచ్చారు. భట్టిప్రోలు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కొలువైన గంగాపార్వతీ సమేత శ్రీ నగరేశ్వరస్వామి ని ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు దర్శించుకున్నారు.

చుండూరులో...
చుండూరు మండలం చినపరిమిలో కొలువైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శివముక్కోటి సందర్భంగా శుక్రవారం స్వామి వార్లు ఉత్తర ద్వార దర్శనంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భట్టిప్రోలు మండలం ఐలవరంలో కొలువైన శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళేశ్వరస్వామి దేవాలయంలో స్వామికి అన్నాభిషేకం నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజల్ని తుర్లపాటి మురళీకృష్ణ శాస్త్రయుక్తంగా నిర్వహించారు.

రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

నగరం: రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేసినట్లు ఏడీఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. 100 కేజీల సాధారణ రకం ధాన్యానికి రూ.2040, ఏ గ్రేడ్ రకానికి రూ. 2060గా నిర్ణయించినట్లు వివరించారు. ఈ-క్రాప్ నమోదు చేసిన రైతులు ధాన్యం అమ్ముకోడానికి సిద్ధమయితే వారి పంట వివరాల్ని ఆర్‌బీకేలలో తెలియజేయాలని ఆయన సూచించారు. ఆర్‌బీకేలలోని టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు రైతు పొలం వద్దకు వచ్చి తేమ శాతం నమోదు చేసి కూపన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఎస్సీల ఆర్థికాభివృద్ధికి అవకాశం


చేపల పెంపకంపై శిక్షణ ఇస్తున్న శేషగిరి

కూచిపూడి(వేమూరు): చేపల పెంపకంతో ఎస్సీలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని కేంద్రీయ మంచినీటి జీవ పాలన సంస్థ శాస్త్రవేత్త డాక్టరు బి. శేషగిరి చెప్పారు. అమర్తలూరు మండలం కూడిపూడిలోని చేపల పెంపకం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచి నీటి చేపల పెంపకంపై ఎస్సీ సామాజిక రైతులకు మూడు రోజులు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. చేపల సాగుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థికసాయం చేస్తుందని తెలిపారు. కూచిపూడిలో యూనిట్‌ను స్థాపించామని పేర్కొన్నారు. చేపల చెరువుపై పాడి పశువులకు మేత, కూరగాయల సాగు చేయడంతో లాభాలు సాధించవచ్చని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండమూడి శ్యామల, విజయవాడ సెంటర్ చేపల శాస్త్రవేత్త డాక్టరు రమేష్, సెంటరు ఇన్‌చార్జి శాస్త్రవేత్త రత్న ప్రకాశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు కృషి


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ఎమ్మెల్యే కోన

బాపట్ల అర్బన్: ప్రభుత్వ పథకాల్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోన రఘుపతి సూచించారు.బాపట్ల మండలంలోని కనదుర్గనగర్, దాన్వాయ్‌పేట, అడవిపల్లిపాలెం , కృపానగర్, గాదె వెంకటరెడ్డికాలనీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. శ్మశానవాటిక ఏర్పాటుపై కూడా ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యుత్ స్తంభాలు కొరత లేకుండా చూడాలని స్థానికులు కోరగా, వెంటనే ఏర్పాటు చేయాలని ఆ శాఖ ఏఈ యాదాల కోటేశ్వరరావుకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, మత్స్యశాఖ డైరెక్టర్ కొక్కిలిగడ్డ చెంచయ్య, వడ్డిముక్కల డేవిడ్, బొడ్డు సుబ్బారెడ్డి, నక్కా వీరారెడ్డి, కోదండం, ఆట్ల ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


రైతులకు మందులు పంపిణీ చేస్తున్న వెంకయ్యబాబు తదితరులు

రేపల్లె: ప్రభుత్వ పథకాల్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు సూచించారు. బొబ్బర్లంక పశువైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నుపల్లివారిపాలెంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి, వాటిని వారి దరికి చేర్చుతున్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. పశువుల సంక్షేమానికి జగనన్న జీవక్రాంతి, వైఎస్సార్ పశునష్ట పరిహార పథకం, డైరీఫామ్‌లు వంటి అనేక పథకాల్ని ప్రవేశపెట్టారని వివరించారు. పాల ఉత్పత్తులు పెంచేందుకు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు ఎ.ప్రవీణ్‌కుమార్, పి.మీనాక్షిదేవీలు శిబిరంలో పశువులకు వైద్యసేవలు అందించారు. దూడలకు జలగ మందును వేశారు. అవసరమైన పశువులకు మందుల్ని వాటి యజమానులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తోట రాంబాబు, మాజీ సర్పంచ్ పుల్లారావు, వార్డు మెంబర్లు నరసింహారావు, నాగేశ్వరరావు, పశు వైద్యసిబ్బంది దేవర్ధన్, బాపూజీ, రత్న, బాబూరావు, ఏహెచ్‌ఏలు పాల్గొన్నారు.


క్రాప రహదారి నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: ఎస్సీఎస్పీ నిధులు రూ. 2 కోట్లతో నిర్మించనున్న క్రాప ఆర్ అండ్ బీ రహదారి నిర్మాణ పనులకు శుక్రవారం మంత్రి మేరుగ నాగార్జున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలన్న దురుద్దేశంతో ఎన్నికల కోడ్‌కు ముందు శిలాఫలకాలు నిర్మించి చేతులు దులుపుకుంటే, సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం రోడ్ల నిర్మాణాలు చేపడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటు పడుతోందని తెలిపారు. గత 25 ఏళ్లుగా అధ్వానంగా ఉన్న క్రాప రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల్ని షెడ్యూల్ క్యాస్ట్ సబ్‌ప్లాన్(ఎస్సీఎస్పీ) చి కేటాయించినట్లు చెప్పారు. వేమూరు నియోజకవర్గం పరిధిలో మరో రూ. 13.50 కోట్లతో పలు రహదారుల నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో కొల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వేమూరు ఎంపీపీ యల్లమాటి మోహన్, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచులు సనకా వెంకట్రావు, క్రాప మునమ్మ, గుంటూరు నీలాంబరం, వైస్ సర్పంచి గొరికపూడి అంకమ్మరావు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, ఇంటూరి ప్రవీణ్, సుగ్గున అశోక్, మురాల నాగలక్ష్మి, పోలిమట్ల ఆనంద్, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, ఆర్ అండ్ బీ ఈఈ వి. శ్రీనివాసరావు, డీఈ డి. చంద్రశేఖరరెడ్డి, ఏఈ బి. శివనరసింహారావు, కొల్లూరు తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యదేవర రామకృష్ణ, ఘంటా శివరంగారావు, నర్ర బుల్లిబాబు, శింగం కృష్ణప్రసాద్, కూచిపూడి మోషే, చిలక ప్రకాశం, రత్తయ్య, కళ్యాణ్, బుల్లబ్బాయి, ఉప్పు శ్రీనివాసరావు, మాదాల నాగేశ్వరరావు, బొర్ర నాగేశ్వరరావు, జ్యోతిబాబు, సాంబయ్య, మేకతోటి ఏలియ్య, తోడేటి ప్రాన్సెస్, కోగంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల ఉసురు తీసుకుంటున్న అసురుడు చంద్రబాబు
పేదల ఉసురు తీసుకుంటున్న అసురుడులా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు వ్యవహరిస్తున్నాడని మంత్రి మేరుగ నాగార్జున ధ్వజమెత్తారు. మండలంలోని క్రాపలో శుక్రవారం జరిగిన నూతన ఫించన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ఇరుకు సందులు, కాలువ గట్ల వెంబడి రోడ్డు షోలు, బహిరంగ సమావేశాలు నిర్వహిస్తూ పేద ప్రజల ప్రాణాలను చంద్రబాబు పొట్టనపెట్టుకుంటూ పాపం మూటగట్టుకుంటున్నాడని ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యదేవర రామకృష్ణ, కట్టుపల్లి సోమయ్య, చిలక ప్రకాశం, కూచిపూడి మోషే, ఘంట శివరంగారావు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



రేపల్లె: పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త కోరారు. అరవపల్లి రహదారిలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.66లక్షలతో శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. దీర్ఘకాలంగా ఓల్డ్ టౌన్ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి, డ్రైనేజీ సమస్యలపై రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఆయన కృషితో సమస్యలు పరిష్కారమై ఓల్డ్ టౌన్ గోల్డ్ టౌన్‌గా కోట్ల రూపాయలతో రూపు దిద్దుకుంటోందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆలపాటి రామకృష్ణగురుస్వామి, కమిషనర్ విజయసారథి, కౌన్సిలర్లు చదలవాడ శ్రీనివాసరావు, ఉల్లంగుంట వెంకట నాగలక్ష్మి, టీపీఎస్ స్రవంతి పాల్గొన్నారు.